మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
గురువారం 01, అక్టోబర్ , 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM

### భాగ్యనగరానికి మరో
# బడా కంపెనీ

- హైదరాబాద్‌కు ఎంట్రీ ఇచ్చిన అమెరికా దిగ్గజ సంస్థ 'డోర్‌డాష్'
- అమెరికా దిగ్గజ క్విక్ కామర్స్ సంస్థ డోర్‌డాష్ భారత్‌లో తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది.
- తొలిదశలో 500 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనుండగా, రెండేళ్లలో 3 వేల మందికి విస్తరించనున్నారు.



**హైదరాబాద్ :** అమెరికాకు చెందిన ప్రముఖ లోకల్ కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన 'డోర్‌డాష్' భారత్?లో తన మొదటి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. ప్రస్తుతానికి ఈ సంస్థ 500 మంది ఉద్యోగులతో కార్యకలాపాలను మొదలుపెట్టింది. రానున్న రెండేళ్లలో ఈ సంఖ్యను 3 వేలకు పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభ దశలో భాగంగా ఈ సంస్థలో కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ అండ్ ఇంటిగ్రిటీ( సీఎక్స్ఐ)తో పాటు జనరల్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలు పని చేస్తాయి. అయితే ఈ సంస్థకు అమెరికాలోని టెంపే, మెక్సికోలోని మెక్సికో సిటీలో స్థాపించిన కేంద్రాల తర్వాత ఇప్పుడు హైదరాబాద్?లో ఏర్పాటు చేసిన సీఎక్స్?ఐ సెంటర్ మూడోది కానుండటం విశేషం. 40కి పైగా దేశాల్లో ఉపాధి పొందుతారని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సుమారు 500 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఉన్నాయన్నారు. లక్షకు పైగా ప్రత్యక్షంగా, మూడు లక్షలకు పైగా పరోక్ష ఉద్యోగాలను కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం మరో 100 జీసీసీలను ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని జీసీసీల్లో 5 లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్నారని మంత్రి పేర్కొన్నారు.

కార్యకలాపాలుకస్టమర్లు, వ్యాపారులు, డెలివరీ భాగస్వాములకు మెరుగైన సేవలను అందించడంలో చురుకుగా తోడ్పడుతూ తమ ప్రపంచవ్యా ప్త కార్యకలాపాల్లో హైదరాబాద్ కేంద్రం కీలకంగా వ్యవహరించనుందని కంపెనీ ప్రకటించింది. డోర్‌డాష్‌కు ప్రపంచవ్యాప్తం గా 5.6 కోట్లకు పైగా నెలవారీ యాక్టివ్ కస్టమర్లు ఉన్నారు. ప్రస్తుతం ఈ సంస్థ 40కి పైగా దేశాల్లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2025లో ఈ కంపెనీ మార్కెట్‌ప్లేస్ గ్రాస్? ఆర్డర్ విలువ 100 బిలియన్ డాలర్లకు పైగా నమోదు చేసింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం హైటెక్ సిటీలో ఈ కంపెనీ కార్యాలయాన్ని ప్రారంభించారు. 10 లక్షల మందికి ఉపాధి ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన 2029 నాటికి జీసీసీల ద్వారా 10 లక్షల మంది

### ఏపీ స్థానిక ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పు..
# 34% బీసీ రిజర్వేషన్లు రద్దు!



**అమరావతి, అక్టోబర్ 1**ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరది ంచుతూ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 104, 1065లను రద్దు చేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఈ జీవోలు ఉల్లం ఘిస్తున్నాయని స్పష్టం చేసింది. ఆరు వారాల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకో ర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు, వార్డుల పునర్విభజన, ఎన్నికల వాయిదా తదితర అంశాలపై దాఖలైన పలు పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించడం వల్ల మొత్తం రిజర్వేషన్ల కోటా 50 శాతాన్ని దాటుతోందని, ఇది రాజ్యా ంగ విరుద్ధమని పిటిషనర్లు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, రిజర్వే షన్లు 50 శాతం లోపే ఉండేలా చర్యలు తీసు కోవాలని సూచిస్తూ సదరు జీవోలను కొట్టి వేసింది. అదే సమయంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేసింది. వార్డుల పునర్విభజన ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. 'సర్' ప్రక్రియ పూర్తయ్యాకే ఎన్నికలు జరపాలంటూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు, బీసీ జనాభా గణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలను కూడా కోర్టు కొట్టివేసింది. గ్రామ పంచాయతీ లకు ప్రత్యేక అధికారుల నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సైతం తోసిపుచ్చింది.

### ఖైరతాబాద్‌లో గెలుస్తాం టికెట్ అడిగే
# హక్కు నాకుంది



**హైదరాబాద్, అక్టోబర్ 1:**ఖైరతాబాద్ టికెట్ ఆశించే హక్కు తనకు ఉందన్న చింతల రామచంద్రారెడ్డి ఉపఎ న్నికలో బీజేపీ గెలుపు ఖాయమని ధీమాదానం పార్టీ మారగానే శాసనసభ్యత్వం రద్దు చేయాల్సిందని వ్యాఖ్య ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి జరగబోయే ఉపఎన్నికలో బీజేపీ టికెట్‌ను ఆశించే హక్కు తనకుందని, అక్కడ పార్టీ గెలుపు ఖాయమని బీజేపీ సీనియర్ నేత చింతల రామచ ంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దానం నాగేందర్‌పై అన ర్హత వేటు పడటంతో ఖాళీ అయిన ఈ స్థానంపై ఆయన తన ఆసక్తిని స్పష్టం చేశారు. దానం నాగేందర్ పార్టీ మారి మరో పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేసినప్పుడే ఆయన శాస నసభ్యత్వం రద్దు చేయాల్సి ఉందని చింతల అభిప్రా యపడ్డా రు. దానం అనర్హత కోసం బీజేపీ హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు న్యాయపోరాటం చేసిం దని, చివరికి తమ ప్రయత్నాలు ఫలించాయని ఆయన అన్నారు. తెలంగాణలో బీజేపీ 8 ఎంపీ స్థానాలతో పాటు, గ్రాడ్యు యేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలను కూడా గెలుచుకుందని, అదే స్ఫూర్తితో ఖైరతాబాద్‌లోనూ విజయం సాధిస్తామని చింతల అన్నారు. "అభ్యర్థిని పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తు ంది. కానీ టికెట్ అడిగే హక్కు నాకుంది. ఇతరులు కూడా అడగవచ్చు. నేను ఎప్పుడూ ఖైరతాబాద్‌ను విడిచిపెట్టలే దు. పార్టీ అవకాశం ఇస్తే కచ్చితంగా పోటీ చేసి గెలుస్తాను" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### దేవుళ్ల మధ్య చిచ్చు: రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి
# తీవ్ర విమర్శలు

**హైదరాబాద్ :**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పరమేశ్వరుడు పేదల దేవుడని, శ్రీరాముడు ధనికుల దేవుడని సీఎం చేసిన వ్యాఖ్యలు మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలతో ఏకంగా దేవుళ్లను కూడా రాజకీయాల్లోకి లాగారని కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. శివుడు, రాముడి పేర్లతో చేసిన ఈ వ్యాఖ్యలు యావత్ హిందూ సమాజాన్ని అవమానించేలా ఉన్నాయని, హిందువుల మధ్య అనవసర గొడవలు పెట్టే ప్రయత్నమని అన్నారు. గత ఎన్నికల్లో




ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనపెట్టి, ఇలాంటి కొత్త వివాదాలను ముందుకు తెస్తోందని ఆరోపించారు. ప్రజలను విభజించడం కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచో ఉన్న అలవాటు అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఒక సవాల్ విసిరారు. "హిందూ దేవుళ్లపై మాట్లాడిన విధంగా ఇతర మతాల దేవుళ్ల గురించి మాట్లాడే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా?" అని ఆయన ప్రశ్నించారు.

### ఎర్రవల్లి భూ సర్వే నివేదిక రెడీ
# ప్రభుత్వానికి నేడు సమర్పణ



**ఎర్రవల్లి :**మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న ఎర్రవల్లి భూముల సర్వే నివేదిక సిద్ధమైంది. రెవెన్యూ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖలు చేపట్టిన సర్వేకు సం బంధించిన పూర్తి నివేదికను అధికా రులు సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతికి అందజేశారు. ఈ నివేదికను కలెక్టర్ నేడు ప్రభుత్వానికి సమర్పిం చను న్నారు. నివేదికలో ఏ అంశాలను పొందుపరిచారు? భూ ములపై ఎలాంటి వివరాలు వెల్లడవుతాయి? అన్నదానిపై ఆసక్తి నెలకొంది. ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో 388 ఎకరాలు, వెలికట్టలోని సర్వే నంబర్ 271లో అధికారులు సర్వే నిర్వహించారు. ఎర్రవల్లిలో 244 మంది అనుభవ దారులకు, వెలికట్టలో 118 మందికి నోటీసులు ఇచ్చారు. అనంతరం ఆయా భూముల్లో క్షేత్రస్థాయిలో హద్దులు, కబ్జాపై ఉన్నవారి వివరాలను పరిశీలించారు. ఎర్రవల్లిలో ఎనిమిది రోజుల పాటు, వెలికట్టలో ఐదు రోజుల పాటు సర్వే కొనసాగింది. ఈ భూముల విషయంలో శివారు వెంకటాపూర్ గ్రామస్థులు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి చెందిన భూములు ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో కలిసిపోయాయని వారు చెబుతు న్నారు. ఇటీవల వెంకటాపూర్ రైతులు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి తమ సమస్యను వివరిం చారు. పాత రికార్డుల ఆధారంగా విచారణ జరిపి వాస్తవా లను తేల్చాలని కోరారు.

# కెప్టెన్ స్మిత్‌పై మోదీ ప్రశంసలు

**న్యూఢిల్లీ :** ఫ్లైదుబాయ్ విమానంలో పెను ప్రమాదాన్ని అడ్డుకున్న భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. తీవ్రంగాగాయపడినాసమయస్ఫూర్తి , ధైర్యంతో వ్యవహరించి 9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్నారని కొనియాడారు. గురువారం ఢిల్లీలో జరిగిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శతాబ్ది వేడుకల్లో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "కెప్టెన్ స్మిత్ అసాధారణమైన సహనం, సమయస్ఫూర్తి, ధైర్యాన్ని ప్రదర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లు.. ఒక భారతీయుడు 9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్నాడు" అని మోదీ పేర్కొన్నారు. అంతకుముందు కూడా స్మిత్‌ను 'హీరో'గా అభివర్ణించిన ప్రధాని.. ఆయన త్వరగాకోలుకోవాలనిఆకాంక్షించార ు. దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు బుధవారం బయలుదేరిన



ఫ్లైదుబాయ్ ఎఫ్‌జెడ్1073 విమానంలో కాక్‌పిట్‌లో ఇద్దరు పైలట్ల మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. స్మిత్ మచ్చార్‌పై దాడి చేసి కో-పైలట్ విమానాన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో విమానం ఒక్కసారిగా భారీగా కిందకు దిగొచ్చింది. దాదాపు 17,000 అడుగుల ఎత్తు ఒక్క నిమిషంలోనే కోల్పోయినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వివరాలు వెల్లడించాయి.

### లింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద భారీగా గంజాయి పట్టివేత..
# ఇద్దరి అరెస్ట్






**హైదరాబాద్, అక్టోబర్ 1:** నగరంలో మరోసారి భారీగా గంజాయి పట్టుబడింది. లింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద దాదాపు 23 కిలోల గం జాయిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. అక్రమంగా గంజాయిని తరలిస్తు న్నారన్న పక్కా సమాచారంతో లింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానితులగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 23 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారు పట్టుబడిన వారు ముంబైకి చెందిన రహ్మతుల్లా ఖాన్, రషీద్‌గా గుర్తించారు. నిందితులు ఒరిస్సాలో గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌కు అక్రమంగా చేరవేస్తున్నట్లు విచారణలో బయ టపడింది. ఇద్దరిని అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు.. వారిని ముందస్తు విచారణ నిమిత్తం శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. ఒరిస్సాలో గంజాయిని ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేశారు.. హైదరాబా ద్‌లో ఎవరెవరికి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారు అనేదానిపై ఎక్సైజ్ పోలీసులు ఆరా తీయనున్నారు.

# భగ్గుమంటున్న నిత్యావసర ధరలు.. సామాన్యుడిపై పెరుగుతున్న ఆర్థిక భారం

**- పెరిగిన కూరగాయలు, పప్పులు, వంటనూనెల ధరలు.. కుదేలవుతున్న మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్**

**గరిడేపల్లి, అక్టోబర్ 1 (ప్రజావాణి):** నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు పెరుగుతున్న ధరలు, మరోవైపు చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను నెట్టుకొస్తున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ఇంటి ఖర్చులు భారంగా మారుతున్నాయి. నిన్నటి వరకు అందుబాటులో ఉన్న నిత్యావసర వస్తువులు నేడు కొనలేని పరిస్థితి నెలకొంటోంది. కూరగాయలు, పప్పులు, వంటనూనెలు, బియ్యం, పాలు వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండటంతో సామాన్యుడి జీవనం భారంగా మారుతోంది. పెరిగిన ధరలు.. తరిగిన కొనుగోలు శక్తిరోజువారీ కూలి పనులు చేసుకునే కార్మికులు, చిరు వ్యాపారులు, ప్రైవేటు ఉద్యోగులు, నెలవారీ వేతనాలపై ఆధారపడే కుటుంబాలు ధరల పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. గతంలో వారానికి ఒకసారి మార్కెట్‌కు వెళ్లి కుటుంబానికి కావాల్సిన సరుకులు కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం అదే డబ్బుతో సగం సరుకులు కూడా కొనలేని పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదాయం పెరగకపోయినా ఖర్చులు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయని వాపోతున్నారు. కూరగాయల ధరలతో సామాన్యుడికి కన్నీళ్లుకూరగాయల ధరలు పెరగడంతో సామాన్య కుటుంబాల వంటగది బడ్జెట్ తలకిందులవుతోంది. టమాటా, ఉల్లిగడ్డలు, పచ్చిమిర్చి, ఇతర కూరగాయల ధరలు పెరగడం వల్ల రోజువారీ వంటకాల్లోనూ కోతలు విధించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో కిలోల కొద్దీ కొనుగోలు చేసిన కూరగాయలను ప్రస్తుతం తక్కువ పరిమాణంలో కొనుగోలు చేయాల్సి వస్తోందని ప్రజలు చెబుతున్నారు. పప్పులు, వంటనూనెల ధరలు కూడా కుటుంబాలపై అదనపు భారాన్ని మోపుతున్నాయి. ఆదాయం ఒకవైపు.. ఖర్చులు




మరోవైపుపెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలి రేట్లు, వేతనాలు పెరగకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయి. ఇంటి అద్దె, విద్యుత్ బిల్లులు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, ప్రయాణ ఖర్చులతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో నెలవారీ ఆదాయం సరిపోవడం లేదు. కొందరు అప్పులు చేసి కుటుంబ అవసరాలను తీర్చుకుంటుండగా, మరికొందరు తమ అవసరాలను తగ్గించుకుంటున్నారు. మార్కెట్‌పై అధికారుల పర్యవేక్షణ ఏదీ?నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో మార్కెట్లలో ధరల నియంత్రణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఉంది. కొంతమంది వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తూనికలు, ధరల విషయంలో అక్రమాలకు తావులేకుండా అధికారులు తనిఖీలు నిర్వహించాలి. రైతుల నుంచి వినియోగదారుల వరకు మధ్యవర్తుల ప్రభావం తగ్గించి, సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు దృష్టి సారించాలినిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పేదలకు అందించే రేషన్ సరుకుల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి. మార్కెట్ ధరలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచే వారిపై చర్యలు తీసుకోవాలి. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నిత్యావసర వస్తువులు లభించేలా చూడాలి. సామాన్యుడి బతుకు బండి సాగేదెలా?నిత్యావసర ధరల పెరుగుదల అనేది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు. అది సామాన్య కుటుంబాల జీవన ప్రమాణాలపై ప్రభావం చూపుతున్న ప్రధాన సమస్య. కుటుంబ పోషణ కోసం రోజంతా కష్టపడుతున్న కార్మికుడికి తన సంపాదనతో కనీస అవసరాలు తీర్చుకోవడమే కష్టంగా మారుతోంది. ధరల పెరుగుదల ఇలాగే కొనసాగితే పేద, మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా మారే ప్రమాదం ఉంది.ప్రజలకు కనీస అవసరాలు అందుబాటులో ఉండేలా చూడటం ప్రభుత్వాల బాధ్యత. ధరల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుని, సామాన్యుడి జీవన భారాన్ని తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే నిత్యావసర ధరల సెగకు సామాన్యుడి బతుకు బండి ముందుకు సాగడం మరింత కష్టతరంగా మారుతుంది.

# మృతుడి కుటుంబానికి లక్ష రూపాయల బీమా చెక్కు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01(ప్రజావాణి):** జనగామ పట్టణంలోని గాయత్రి కో-ఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఆయన కుటుంబానికి బీమా చెక్కును పంపిణీ చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలోని పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన వంగాల నాగరాజు (మంగళ నాగరాజు) అనే వ్యక్తి గాయత్రి కో-ఆపరేటివ్ బ్యాంకులో ఖాతా కలిగి ఉన్నాడు. ఇటీవల ఆటో యాక్సిడెంట్‌లో ఆయన మరణించారు.ఖాతాదారులకు బ్యాంకు అందించే యాక్సిడెంటల్ బీమా పాలసీ లో భాగంగా, బాధితుడి తల్లిదండ్రులకు రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయల) ఇన్సూరెన్స్ చెక్కును జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ చేతుల మీదుగా గురువారం అందించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి కో-ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ పోలు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు అధ్యక్షులు మిద్దేపాక స్టాలిన్, పొన్నం గణేష్, చాప్పుల మహేష్, ఇందిరా గాంధీ, మాధవి, నాకతి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# కృష్ణా నదిపై వంతెన నిర్మాణం కోసం కదిలిన ఇరు రాష్ట్రాల ప్రజలు

**ప్రజావాణి మిర్యాలగూడ సీనియర్ జర్నలిస్ట్ కలకొండ హరీష్**

(అడవిదేవులపల్లి ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం అడవిదేవులపల్లి మండలం (సత్రశాల ) ఐక్యతతో ముందడుగు! ?తెలంగాణలోని బొద్దంపాడు, ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా సత్రశాల మధ్య కృష్ణా నదిపై నూతన వంతెన నిర్మించాలని ఇరు ప్రాంతాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే రెండు ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగై, ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆకాంక్షిస్తున్నారు. ?ముఖ్యమైన ప్రయోజనాలు:? రవాణా సౌలభ్యం: ఇరు ప్రాంతాల మధ్య ప్రయాణ సమయం ఆదా అవ్వడమే కాకుండా రాకపోకలు సులభతరం అవుతాయి. ?వ్యాపార, వాణిజ్య అభివృద్ధి: రెండు రాష్ట్రాల సరిహద్దు వ్యాపారాలు పుంజుకుని ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. ?రైతులకు మేలు: వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు వేగంగా తరలించడానికి ఉపయోగపడుతుంది. ?వైద్యం ɞ విద్య: మెరుగైన విద్య, అత్యవసర వైద్య సేవలు పొందడానికి ప్రజలకు మార్గం సుగమమవుతుంది. ?రాజకీయాలకు అతీతంగా..:ఈ వంతెన సాధన ఉద్యమం ఏ ఒక్క వర్గానికో, కులానికో లేదా రాజకీయ పార్టీకో సంబంధించినది కాదని, ప్రజలందరి భవిష్యత్తు మరియు ప్రాంతీయ అభివృద్ధి కోసం చేపడుతున్న బృహత్కార్యమని ప్రతినిధులు స్పష్టం చేశారు. “మన ఐక్యతే మన బలం -- మన వంతెన మన భవిష్యత్తుకు వారధి” అనే నినాదంతో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.




# నెల్లుట్ల బంధం కుంటకు గోదావరి నీరు - గంగమ్మకు పూజలు





**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01 (ప్రజావాణి):** జిల్లా లోని లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో వరి పంటలు ఎండిపోతున్నాయని, బతుకమ్మ పండుగ వేళ మహిళలకు నీటి ఇబ్బందులు ఉన్నాయని గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, రైతులు, గ్రామస్తులు తమ దృష్టికి తీసుకురావడంతో మాజీ ఉప ముఖ్యమంత్రి , స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తక్షణమే స్పందించారు.తన ప్రత్యేక చొరవతో సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి, గోదావరి నీటిని నెల్లుట్ల గ్రామంలోని బంధం కుంటకు మళ్లించి నింపించడం జరిగింది. దీంతో కుంట పూర్తిగా జలకళను సంతరించుకుంది. వరి పంటలకు సాగునీరు అందడంతో పాటు, పశువులకు, బతుకమ్మ పండుగకు నీటి కొరత తీరడంతో రైతులు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుంట వద్ద గంగమ్మ తల్లికి గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, వార్డు మెంబర్లు కొయ్యడ అనిల్, వేల్పుల శోభారాణి, గొరిగే సందీప్, కత్తి శ్రీవాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, విల్సన్, వంగ సతీష్, బండారి మమత అశోక్, బత్తిని వేణు, తాండ్ర భరత్, గ్రామశాఖ అధ్యక్షులు మాచర్ల మహేందర్, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, వీడీసీ చైర్మన్ బత్తిని అశోక్, జిల్లా కమిటీ సభ్యులు దామెర నాగరాజు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు నర్సింగ రమేష్, మాజీ ఎంపీటీసీ లు గాడిపెల్లి శ్రీనివాస్, మోటే వీరస్వామి, మాజీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల అధ్యక్షులు, వివిధ పార్టీల నాయకులు, రైతులు, మహిళలు, గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటిగల్ లో అప్పుల బాధతో యువ రైతు ఆత్మ హత్య

**మద్దూరు అక్టోబర్1, ప్రజా వాణి,** అప్పుల బాధ తాలలేక యువ రైతు ఇంట్లో ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే మండలంలోని కూటిగల్ గ్రామానికి చెందిన దాసరం సుధాకర్(40) అనే యువ రైతు అప్పులు చేసి తన సొంత భూమిలో పత్తి పంట సాగు చేశాడు. వర్షబావ పరిస్థితి వల్ల నీరు లేక పంట సరిగా లేకపోవడంతో తెచ్చిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై బుధవారం అర్ధ రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు గ్రామ సర్పంచ్ దాసరం బాలకృష్ణ తెలిపారు. మృ తునికి భార్య, ఇద్దరు కూతుర్లు,ఒక కొడుకు ఉన్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ɑచేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం చేర్యాలకు తరలించినట్లు తెలిపారు.



# రొయ్యూరు పంచాయతీలో 24 లక్షల నిధుల గోల్ మాల్

**ఆరో వార్డు మెంబర్ సరస్వతి సంచలన ఆరోపణ**

**రొయ్యూరులో 12 చెక్కులు ఒకే వ్యక్తి పేరు మీద!**

**10 వేలకు అమ్ముడుపోయిన వార్డు మెంబర్లు?**

**రొయ్యూరు ఆడియో కాల్ వైరల్**

**.సురవీడులో సస్పెండ్.. రొయ్యూరులో మౌనం ఎందుకు? మంత్రి సీతక్క ఇలాకాలో చర్చ.**




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి)** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రొయ్యూరు గ్రామపంచాయతీలో 24 లక్షల రూపాయల నిధుల దుర్వినియోగం జరిగిందంటూ ఆరవ వార్డు మెంబర్ సరస్వతి సంచలన ఆరోపణలు చేశారు.దీనిపై ప్రజావాణి కార్యక్రమంలో ఆరుగురు వార్డు మెంబర్లు లిఖితపూర్వకంగా సంతకాలు చేసి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, డీపీఓ ను విచారణ జరపాలని ఆదేశించారు.డీపీఓ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం ఎంపీడీఓ షాజహాన్ రొయ్యూరు గ్రామపంచాయతీకి చేరుకుని విచారణ ప్రారంభించారు.గ్రామస్తుల సమక్షంలో సర్పంచ్, కార్యదర్శిని వివరణ కోరగా, రికార్డులు అందుబాటులో లేవని, ఒకరోజు గడువు కావాలని వారు కోరారు.ఎంపీడీఓ ఒకరోజు గడువు ఇచ్చి వెళ్లగా, ఈరోజు మళ్లీ పంచాయతీకి చేరుకుని రికార్డులను స్వాధీనం చేసుకుని విచారించారు.ఈ నిధుల దుర్వినియోగంలో కార్యదర్శి సొంత గ్రామానికి చెందిన బి. నరేందర్ అనే వ్యక్తి పేరు మీద ఏకంగా 12 చెక్కులు ఎలా మంజూరు చేస్తారంటూ గ్రామస్తులు మండిపడ్డారు.ఎంబి రికార్డులలో సైతం అవకతవకలు జరిగాయని గ్రామస్తులు ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లారు.నివేదికను ఉన్నతాధికారులకు పంపించి చర్యలు చేపడతామని ఎంపీడీఓ తెలిపారు.అయితే కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఆరుగురు వార్డు మెంబర్లలో ఐదుగురిని సర్పంచ్ ఒక్కొక్కరికి పదివేలు ఇచ్చి, ఒకేసారి 9 సంతకాలు చేయించుకుని తనవైపు తిప్పుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇందుకు నిదర్శనంగా ఒక వార్డు మెంబర్ సర్పంచ్ దగ్గర 10 వేలు తీసుకుని సంతకాలు చేశామంటూ మాట్లాడిన ఆడియో కాల్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.మొన్న వెంకటాపురం మండలం సురవీడు పంచాయతీలో నిధుల దుర్వినియోగం నిరూపణ కావడంతో సర్పంచ్, ఉప సర్పంచ్ లను ఆరు నెలలపాటు సస్పెండ్ చేశారు.అలాంటిది రొయ్యూరులో ఆరోపణలు వచ్చినా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని గ్రామాల్లో జోరుగా చర్చ సాగుతోంది.మంత్రి సీతక్క ఇలాకాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ పై ఇంత చర్చ జరుగుతున్నా, సరైన విచారణ జరపకుండా ఒకరోజు గడువు ఇవ్వడంపై పలువురు మండిపడుతున్నారు.పంచాయతీ నిధులను సొంత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేసిన సర్పంచ్, కార్యదర్శిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా జనగామ పురపాలక పరిధిలో మాంసం, చికెన్ దుకాణాలకు నిషేధం

**జనగామ, అక్టోబర్ 01(ప్రజావాణి):** అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జనగామ పురపాలక సంఘం పరిధిలో జీవహింస నిషేధించినట్లు పురపాలక సంఘ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జనగామ పురపాలక పరిధిలోని మాంసము మరియు చికెన్ విక్రయదారులకు తెలియజేయ ɴనది ఏమనగా, అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి సందర్భముగా జీవహింస చేయరాదని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను అతిక్రమించి దుకాణాలు తెరిచి మాంసం విక్రయించిన వారి యొక్క ట్రేడ్ లైసెన్స్ రద్దు పరచడంతో పాటు, భారీ జరిమానా విధించి, చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోబడునని కమిషనర్ హెచ్చరించారు.కావున పురపాలక పరిధిలోని వ్యాపారులందరూ ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.




# గుగ్గిళ్ల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**బెజ్జంకి, అక్టోబర్ 1 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన పీఏసీఎస్ డైరెక్టర్ కేడిక అపర్ణ, గుగ్గిళ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూశెట్టి ప్రశాంత్ రెడ్డి,గుగ్గిళ్ల గ్రామ కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడు కేడిక మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు దూశెట్టి రాజిరెడ్డి,లను గుగ్గిళ్ల గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు





Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com